





# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక








ప్రచురణ: విశాఖపట్నం - పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర సంపుటి:1 సంచిక: 223 - శనివారం 11 ఏప్రిల్ 2026 - ఎడిటర్: కంచర్ల అచ్యుతరావు - పేజీలు: 8+16+16+8+8 - వెల :రూ.9/-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్


# ఫ్లై91



**హైదరాబాద్ - విజయవాడ మధ్య విమాన సర్వీసు**

## ప్రారంభించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

## సామాన్యుడికి చేరువగా ఆకాశ ప్రయాణం..

## గంటలోపే గమ్యస్థానానికి..



**విజయవాడ/శ్రీకాకుళం, ఏప్రిల్ 10 (మనసులో మాట):** తెలుగు రాష్ట్రాల రాజధానుల మధ్య ప్రయాణించే ప్రయాణికులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. హైదరాబాద్ - విజయవాడ నగరాల మధ్య విమాన కనెక్టివిటీని మరింత పెంచుతూ ప్రాంతీయ విమానయాన సంస్థ 'ఫ్లై 91' తన నూతన సర్వీసులను శుక్రవారం అధికారికంగా ప్రారంభించింది. కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శ్రీకాకుళం నుంచి వర్చువల్‌గా పచ్చజెండా ఊపి ఈ సర్వీసును

మిగతా 2 లో

## శ్రీకాకుళం సాగునీటిని గాలికి వదిలేసిన వైసీపీ

- జిల్లాకు సాగునీటి వసతి కల్పించడమే లక్ష్యం
- వంశధారతో సమస్యలను తీర్చే ప్రయత్నం
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి

# కేబినేట్ ఎజెండా లీక్



- కీలక అంశాలూ ముందే వెల్లడి
- గతంలో ఇలా జరిగితే ఎన్టీఆర్ కేబినేట్ రద్దు చేశారు
- సమాచారం లీక్ అయితే అందుకు మంత్రులదే బాధ్యత
- కేబినేట్ భేటీలో సిఎం చంద్రబాబు సీరియస్ వార్నింగ్
- జలధార తదితర పథకాలపై ప్రచారం కల్పించాలని ఆదేశం

**అమరావతి, ఏప్రిల్ 10 (మనసులో మాట):** సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశం దాదాపు 3 గంటలకు పైగా సాగింది. ఈ సమావేశంలో.. అమరావతికి ఆమోదంపై కేంద్రానికి, ప్రధాని మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడంతో పాటు.. కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది కేబినెట్.. అయితే, ఎజెండా అంశాలపై చర్చ ముగిసిన తర్వాత.. మంత్రులతో ప్రత్యేకంగా సమావేశమైన సీఎం చంద్రబాబు..

మిగతా 2 లో

## పరాకాష్టకు చేరిన వైసీపీ రాజకీయం

- క్రిమినల్స్ ఇలానే రాజకీయంచేస్తారు
- మంత్రులతో సీఎం చంద్రబాబు నాయుడు

.. వివరాలు 2లో

# రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు ఆమోదం

- క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టులో మూడు సంస్థల ఏర్పాటు
- విశాఖపట్నం, అనకాపల్లిలో ఏఐ డేటా ప్రాజెక్టు అమలు
- విశాఖలో కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ స్థాపన కోసం సీటెక్ భూముల కేటాయింపు
- సత్యసాయి జిల్లాలో సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ కోసం ఆర్ఆర్ ఎలక్ట్రానిక్స్‌కు 60 ఎకరాలు
- కేబినేట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి



# ప్రేమజంట ఆత్మహత్య

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి

2



# ప్రారంభోత్సవానికి భోగాపురం రెడీ

- జూలైలో ప్రారంభోత్సవానికి తేదీలు ఖరారు
- జూలై 5వ తేదీ లేదా 8వ తేదీన డేట్లు ఫిక్స్ చేసిన ప్రభుత్వం
- ప్రారంభోత్సవానికి ప్రధాని మోడీకి ఆహ్వానం

3



# జర్నలిస్టుల వరాల మూట

# మనసులో మాట!

**కంచర్ల గ్రూప్ ఆధ్వర్యంలో 18న ఆవిష్కారం కానున్న అద్భుతం**

(దినపత్రిక.. చానల్స్ ఒకేసారి)



తెలుగు పత్రికా రంగంలో
ఒక గొప్ప అక్షర విప్లవానికి..

అదే సమయంలో ఎలక్ట్రానిక్
మీడియా రంగంలో
మున్నెన్నడూ కనీవినీ ఎరుగని
సాంకేతిక విప్లవానికి..

మొత్తంగా వార్తా ప్రపంచంలో
ఒక మహా ఆవిష్కరణకు
శ్రీకారం జరగబోతోంది.

బీజాలు పడ్డాయి..
చిగుళ్లు తొడిగాయి..
మొక్కలు సిద్ధమయ్యాయి..
ఇక ఫలాలు..ఫలితాలు
ఆస్వాదించడమే తరువాయి.

ఇప్పటికే జర్నలిజంలో స్థిరపడి
పెద్ద పేపర్లలో ఉద్యోగాలు
చేస్తున్న వారి సంగతి వదిలేస్తే..
చిన్న పేపర్లతో
తమ జర్నలిజం కెరీర్ ను
ప్రారంభించాలనుకునే
జర్నలిస్టులు కేవలం వృత్తి మీద
ఆసక్తి..అనురక్తితోనే
వస్తున్నారు తప్ప రాబడి
శూన్యం...ప్రకటనల మీద
ఆధారపడినా వచ్చేది
తక్కువ..ఖర్చు రూపంలో
వదిలేది ఎక్కువ..
చిన్న పత్రికలలో
ఆదాయం ఉండదు..
పెద్ద పత్రికలు ఉద్యోగాలు
ఇవ్వవు..
మరి..ఎలా కొనసాగడం
జర్నలిజంలో..
వార్త రాయాలన్న ఆర్తి..
రాసి కీర్తిని
సముపార్జించుకోవాలనే కోరిక..
మరి ఏది దిక్కు..ఇక పత్రికా
రంగంలో భవిష్యత్తు లేదా..
అసలు ఉండదా..

ఇలాంటి అనిశ్చిత పరిస్థితుల
నడుమ కొట్టుమిట్టాడుతున్న
జర్నలిస్టుల పాలిట
ఒక ఆశాజ్యోతిలా
ఉద్భఉంచింది
కంచర్ల మీడియా..

కంచర్ల అచ్యుతరావు
అనే బహుముఖ ప్రజ్ఞాశాలి
ఆధ్వర్యంలో ఆవిష్కారం
కానున్న అద్భుతం..
మనసులో మాట
దినపత్రిక...

గతంలో మీడియా రంగంలో
పని చేసి ఉన్న కంచర్ల గ్రూపు
సంస్థల అధినేత అచ్యుతరావుకు
పత్రిక నడకడంలోని
సాధకబాధకాలు
అన్నీ తెలుసు..అలాగే పత్రిక
లేదా మీడియా నిర్వహించడం
వెనుక ఉండే పురిటి నొప్పులన్ని
ఆయనకు ఎరుకే..
అంతే కాదు..ఒక జర్నలిస్టు
వార్త సేకరణ కోసం
పడే తపన..
చూపించే తాపత్రయం..
కనబరిచే చిత్తశుద్ధి అన్నీ
ఆయన దగ్గర నుంచి
చూసారు.. ఇన్నీ చేసే జర్నలిస్టు
ఇంటికి రిక్త హస్తాలతో వెళ్లి
జీవనం ఎంత గగనంగా
సాగిస్తాడో ఎన్నో
సందర్భాలలో ఆయన
అవగాహన చేసుకున్నారు..
వార్తను కళ్ళతో చదివిన
అచ్యుతరావు ఆ వార్త రాసే
జర్నలిస్టు పడుతున్న కష్టాన్ని
మనసుతో చదివారు..
జర్నలిస్టుల జీవితాలు
బాగుండడానికి ఎవరైనా ఏదైనా
చేస్తే బాగుండునని
అప్పుడే అనుకున్న ఆయన
తాను కాస్తో కూస్తో
సంపాదించుకున్న తర్వాత..
ఆ ఎవరో నేనే ఎందుకు
కాకూడదని
సంకల్పించుకున్నారు..

ఎన్నో ఆలోచనలు..
ఎంతో మథనం..
ఇంకెన్నో మేథో యజ్ఞాల
అనంతరం..
పుట్టింది..కంచర్ల మీడియా..
అప్పటికే జర్నలిస్టుల బాగు
కోసం తన ఉపకార్
సంస్థ ద్వారా ఎన్నో చేసిన
అచ్యుతరావు ఈసారి
ప్రత్యక్షంగా జర్నలిస్టుల శాశ్వత
ఉపాధి కోసం
సొంత పత్రికను..మీడియా
చానల్స్ ను ప్రారంభించాలని
నిర్ణయించుకున్నారు..

ఆయన సంకల్పమే బలం..
ఆలోచనే కార్యరూపం..

కొన్ని నెలలుగా జరుగుతున్న
యజ్ఞం..జర్నలిస్టులకు
వేతనాలు..వారి కష్టానికి
తగిన ప్రతిఫలం..
ఇదే సంకల్పంతో..
ఇదే ఆలోచనతో..
ఇదే ధృఢ చిత్తంతో
ముందుకు సాగారు
కంచర్ల..

ఎందరో జర్నలిస్టులు
జత కలిసారు..

అచ్యుతరావు సంకల్పం
అన్ని హంగులను
ఖర్చుకు వెనకాడక
సమకూర్చింది..

అన్నీ కుదిరాయి..
అంతా బాగుంది..

వందలాది జర్నలిస్టులకు
కంచర్ల మీడియా రూపంలో
ఆసరా లభించింది..

తమ ప్రతిభను
చూపించుకోడానికి
వేదిక దొరికింది..

తమ కుటుంబాల పోషణకు..
భవిష్యత్తు నిర్మాణానికి అండ
సమకూరింది..

అందరికీ వేతనం
అదే కంచర్ల మంచితనం..

ఒక కొత్త ఆలోచనతో..
సరికొత్త పంథాతో
ముందుకు రాబోతోంది
మనసులో మాట.. పత్రిక

ఒక వార్త..ఒక ప్రాంతానికే
పరిమితం కాకుండా
దేశం అంతా వచ్చేలా
ఎడిషన్లు..
అందుకు తగిన పేజీలు..

వార్తలతో పాటు ప్రత్యేక
కథనాలు..
ఆలోచింపజేసే
సంపాదకీయాలు..

వినోదం..విజ్ఞానం..
క్రీడలు..సైన్స్..

అన్నీ ఉండే ఏకైక వేదిక
మనసులో మాట
పత్రిక..
కంచర్ల అచ్యుతరావు
మానస పుత్రిక..

పదకొండు చానల్స్..
అత్యంత ఆధునిక
సాంకేతిక పరిజ్ఞానంతో..

అన్నీ ఒకే చోట..

ఈ నెల 18 న
ఆవిష్కారం కాబోతున్న
అద్భుతం..
మనసులో మాట..
ఓ సంచలనం..

KTV చానల్స్..
ఓ అద్భుతం..

ఇంత మహా విప్లవానికి
కారణమైన
కంచర్ల అచ్యుతరావు
ఆలోచన..
ఓ అపురూపం..

ఇంతటి మహత్కార్యానికి
కార్యరూపం..
ఓ అపూర్వం..!.

జయహో మనసులో మాట
విజయహో KTV..

అభినందనలతో..
ఎలిశెట్టి సురేష్ కుమార్

